## శని ధనస్సు రాశి నుండి మకర రాశి ప్రవేశం - శని చరిత్ర - 12 రాశుల వారికి ఫలితాలు (2020 డిసెంబరు నుండి 2022 ఏప్రిల్ వరకు ఈ ఫలితాలు వర్తిస్తాయి)

శ్లో॥ నీలాంజన సమాభాసం రవి పుత్రం యమాగ్రజమ్ ।
ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్ ॥

శని ధర్మానికి, నైతిక ధర్మానికి, నీతికి, నిజాయితికి కారకుడు. జాతకంలో ఎన్ని యోగాలు ఉన్నా అవి ఫలించాలంటే మానవుడు ఆయుర్దాయాన్ని కలిగి ఉండాలి. దీనికి ఆయుష్కారకుడైన శని, ఆ మహానుభావుని అనుగ్రహం వల్ల ఈ ఆయుర్దాయ యోగం ఏర్పడుతుంది. ఆయుర్ధాయమే లేకపోతే జాతకంలో ఎన్ని యోగాలున్నా ప్రయోజనం లేదు. శని భగవానుడు, సూర్యునికి, ఛాయకు జన్మించినవాడు. తనతల్లి ఛాయ అన్న ఎంతో విశేషమైనటువంటి ప్రేమ కలిగినవాడు. రవికుజులు నియంతృత్వానికి కారణమైతే దానికి వ్యతిరేకమైన ప్రజాస్వామ్యానికి శని కారకుడు. ఎన్నికల్లో గెలవాలన్న, రాజకీయ అధికారం లభించాలన్న అత్యున్నతమైన సాంకేతిక విద్య, అందులో రాణించడం, జిల్లా కలెక్టర్లుగా, పోలీసు డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నతస్థాయికి చేరుకోవడానికి మిలటరిలో తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకుని, దేశభక్తునిగా, మిలటరీ అధికారిగా ప్రఖ్యాతిని పొందగలుగుతారు. శని అనుగ్రహం వల్ల డాక్టర్ వృత్తిలో మంచి పేరుప్రతిష్ఠలు సంపాదిస్తారు. వీళ్ళ హస్తవాసి బాగుంటుందని ప్రజలలో ప్రఖ్యాతి పెరుగుతుంది. రోగులపట్ల దయగా ఉంటారు. డబ్బులు డిమాండ్ చేయరు. కొంతమందికి అన్నిఖర్చులు పెట్టుకుని ఉచిత వైద్యం చేస్తారు. శనిభగవానుని ఆరాధనా దైవం కాలభైరవుడు. అందుచేత కాలభైరవ హోమం చేసినా, కాలభైరవాష్టకాన్ని చదువుకున్నా, కాలభైరవ రూపుని మెడలో ధరించినా, మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. శనికి తైలాభిషేకం చేయించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

**శనైశ్చరుడు శనై: చర: ఇతి శనైశ్చర:** – మెల్లగా సంచరించువాడుగాను ఈ పేరు కలిగినది. నవగ్రహాలలో ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగిన శక్తి సంపన్నుడు శని. రుద్రాంశ కాలభైరవ–ఉపాసన–అధిదేవత–ప్రత్యధిదేవత– ఈశ్వరుడు ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యునకు సంజ్ఞ ఛాయకు జన్మించినవాడు. సావర్ణి, వైవస్వత, యముడు, సత్యాఖ్యుడు–దస్రుడు ఇతని సోదరులు. యమి సోదరి, సావర్ణి, వైవస్వతుడు మనువులుగాను సత్యాఖ్యాడు, దస్రుడు అశ్వని దేవతలుగాను, శనైశ్చరుడు నవగ్రహములలో నొకడిగాను యమి, విరాగియై యమునా నదిగా ప్రవహిస్తున్నది. శనికి తన తల్లి ఛాయ యన్న గొప్ప భక్తి తండ్రితో ప్రబల ద్వేషము రాజగ్రహములతో విరోధము –రాచరికం పట్ల ద్వేషము గలవాడు. నియంతృత్వ వ్యతిరేకి. వేదాంతి, తత్వవేత్త, తపస్వి, సమధర్మమును, సమతుల్యతను పాటించువాడు ఆయుష్కారకుడైన శని బలాన్ని పరిశీలించిన తర్వాత జాతకాలలో ఇతర అంశాలు పరిశీలించాలి. ఆయుర్ధాయము లేకునప్పుడు ఎన్ని యోగాలు ఉన్నా ప్రయోజనం ఏమిటి ? విశేషమైన జనాకర్షణ, రాజకీయ అధికారము, ప్రజాసంబంధాలు స్వయంశక్తి, ఆయుర్ధాయము, రహస్యజీవనము, సన్యాసము, నైతిక ధర్మము, దానధర్మములు, చట్ట ఉల్లంఘన, ఈశత్వము, ప్రాప్తి, ప్రతీకారము మొదలగు విషయాలు శనైశ్చరుని స్థితిననుసరించి, జాతకునికి సంప్రాప్తిస్తాయి. ప్రకృతి వైఫరీత్యములు, విశేష జననాశనము, ప్రజా ఉద్యమాలు శని సంచార స్థితిననుసరించే ఉంటాయి. జన్మనక్షత్రవశాత్ కొన్ని దశలు మానవుడికి తెలుస్తాయి. మరికొన్ని గ్రహదశలు అసలు రావు. నడిచిన అన్ని దశలు యోగకారమైనవి అయితే అష్టైశ్వర్యములు సుఖ సంపదలు పొందగలడు. జీవితంలో కష్టం అనేది తెలియదు. ఎవ్వరికైనా ఏల్నాటి శని ప్రభావం తప్పదు. శని దశ అంతర్ దశ. ఏల్నాటి శని దశలకాలములలో శని స్వతంత్రించి మహారాజయోగాన్ని, సిరి సంపదల్ని, రాజకీయ అధికారాన్ని, గొప్ప విద్యావంతుడుగాను, వ్యాపారవేత్తగాను, కళాకారుని గాను యోగము నిచ్చుచున్నాడు. సామాన్యులు, అసామాన్యులు అత్యంత అదృష్టవంతులగుట సంభవించుచున్నది. అనేక వేలమంది జాతకాల్లో జరుగుతున్న సంఘటనలలో ఇది స్పష్టంగా తెలుస్తోంది. ఏల్నాటి శని కాలంలో, శనిమహర్ధశలో, లేక అంతర్‌దశలు ఎందరినో మంత్రులు, ధన, అధికార మదాంధులు, సామాన్య మానవుడు సైతం అనుభవించని దుర్భర కష్టాలు అనుభవించి హుషభ్రష్టత నొందినారు. ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యము లభించడానికి శని కారకుడగుచున్నాడు. ఆగర్భదరిద్రులు గొప్ప ధనవంతులు గాను, సామాన్యమైన వ్యాపారులు, బిజినెస్ మాగ్నెట్స్‌గాను, మేధావులుగాను, రాజకీయానికి అర్ధం తెలియనివాళ్ళు మంత్రులుగాను, గ్రామపంచాయతీకి కూడా గెలవలేని వారు దేశనాయకులుగాను, అష్టావక్రులు, మాట్లాడటం కూడా చేతకాని వాళ్ళు, గొప్ప సినిమా నటులుగాను ఆరాధించబడుతున్నారు. రాణిస్తున్నారు. మరే ఇతర గ్రహంతో, యోగాలతో, సంబంధం లేకుండా స్వతంత్రించి రాజయోగాన్ని, ఏ రంగంలోనైనా ఇవ్వగల సమర్థుడు శని. సాధారణంగా జన స్రవంతిలో తనకు ఏ బాధ కలిగినా శని పట్టిందని, గిట్టని వ్యక్తులను, శత్రువులను శనిలాగా దాపురించాడని నిందించడం, శనిదశ అంటే మంచిది కాదనే ఉద్దేశం ఉంది. ఇది పూర్తిగా తప్పు అభిప్రాయం. శని సంబంధమైన విషయాలు తెలియని వారి భ్రమ. తెలియక చేస్తున్న వాచాదోషం. ఈ కలియుగంలో నవగ్రహాలలో శనికి మించి అధిక శుభయోగం ఇవ్వగల గ్రహం మరొకటి లేదు. జాతక చక్రమందు తానున్న స్థితిని అనుసరించి, వివిధ రంగాలలో యోగాన్ని తన దశలో, అంతర్‌దశలో ఏల్నాటి శని దశకాలంలో ఇస్తాడు. శని నిష్పక్షపాతి. సమవర్తి జనాభా సమతుల్యతను కాపాడతాడు. జన్మలగ్నవశాత్ శని యోగకారకుడై అధిక శుభాన్ని ఇస్తున్నా భావాన్ని ఇస్తాడు. ఇదే నిష్పాక్షిక యోగం అని పిలువబడుతుంది. తాను స్థితి పొందిన భావానికి తన లక్షణాలు సమన్వితంగా ఫలితాన్నిస్తాడు. సాధారణమైన వ్యక్తికి జాతకరీత్యా యోగకారకుడైనచో అధికారాన్ని, సేవకుల్ని, వాహనాల్ని, సిరిసంపదల్ని ఇచ్చి తానున్న భావం సరిగాలేనప్పుడు, జాతకుడు తనకంటే పెద్దదైన స్త్రీని పెళ్ళిచేసుకోవడం, లేక కులాంతర వివాహం చేసుకుని అయిన వాళ్ళకు శత్రువై దూరంగా జీవిస్తాడు. భార్యా వియోగాన్ని పొందిన జాతకుడు, ఏకాంతమైన జీవితం, అనేక మంది సేవకుల మధ్య ఉండి కూడా ఒంటరితనం అనుభవిస్తారు. ఇది కళత్ర విషయంలోనేగాదు ఏ భావానికైనా, సహోదరులు, దాయాదులు, బంధువులు, ధైర్యసాహసాలు, పరువు, ప్రతిష్ఠలు, సంతానం, ఆరోగ్యం, పదవి, కీర్తి–కోర్టు వ్యవహారాలు, దేనిమీదనైనా తన ప్రభావం, యోగాన్ని వృద్ధిచేసి భావాల్ని దెబ్బతీస్తాడు. స్థితి సరిగ్గా లేనప్పుడు– బలహీనంగా ఉన్నప్పుడు బలహీనుడైనా, బలవంతుడైనా యోగాన్ని ఇచ్చే విషయంలో సమర్థుడే తానున్న భావాన్ని వృద్ధి చేస్తాడా, చెడు చేస్తాడా అనేది జాతకుని వ్యక్తిగత జాతకచక్రంలో స్థితిని బట్టి ఉంటుంది. యోగభావాలను వేరు వేరుగా పరిశీలించాలి. శనిగ్రహ జాతకుడు, నైతిక ధర్మానికి

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ప్రాధాన్యతనిస్తాడు. వీరు చేసిన మేలు మరువరు. పదేపదే కృతజ్ఞతలు తెలుపుతుంటారు. అపకారం చేసిన వాళ్ళకు పదింతలు చెడు చేయనిదే వాళ్ళు విశ్రమించరు. కుంభ, నిక్షిప్తభుజంగమువలె సమయం కొరకు వేచి, ఓర్పు వహించి దెబ్బతీస్తారు. శత్రువులపట్ల క్షమాగుణం ఉండదు. వీరి జ్ఞాపకశక్తి వీళ్ళ శత్రువులకు శాపం, బిడ్డలకన్నా, కూతురు, కొడుకు వరుసైన వారిపై వీరికి ఆపేక్ష ఎక్కువ. వృద్ధుల పట్ల స్త్రీల పట్ల శ్రద్ధ వహించి, కులమత భేదాలు లేకుండా సహాయపడతారు. చిన్న పిల్లల పట్ల ఆసక్తి ప్రేమ తక్కువ. జ్ఞాతుల పట్ల ప్రేమ, సేవకులను యజమానుల వలే గౌరవించెదరు. మానసిక ధ్యానము, సంఘసేవ, నిత్యపూజల కంటే ఎక్కువగా భావిస్తారు. దేవుళ్ళను మార్చరు. ఒకే దేవుడు లేక దేవతారాధన చేస్తారు. వీరి స్వయంకృతాపరాధం, విపరీతమైన నమ్మిక చెడుచేస్తాయి. దాంపత్య సౌఖ్యము తక్కువ నియంత్రణ తగ్గి సహజ మిత్ర గ్రహాలు నైసర్గిక శత్రువులైనప్పుడు ప్రత్యర్థులు వీరిని ఏమి చేయలేరు. పట్టుదల, ప్రతీకార వాంఛ అధికము, విద్యయందు నేర్పరితనము, నిద్రలేమిని, అన్నపానాదులు లేక శ్రమించెదరు. విశ్రాంతిని దురదృష్టంగా భావిస్తారు. శని దశలో లేక ఏలినాటి శని నడుస్తున్నప్పుడు అధికమైన శుభసంబంధిత రాజయోగం లేక తత్ సమానమైన యోగాన్ని అనుభవిస్తారు. ప్రస్తుతం శని మకర రాశిలో సంచరిస్తున్నాడు. అనేక రహస్యాలు ప్రజలకు తెలుస్తాయి. అంతర్జాతీయ నేరస్థులు పట్టుబడతారు. బయటకు వచ్చి అనేక రహస్యాలు వెల్లడిస్తారు. దేశ నాయకుల హత్యలకు కుట్రపన్నినవారు పట్టుబడతారు. రాజకీయ ప్రముఖులు రోడ్డున పడతారు. నూనె పదార్థాలు, పెట్రోలు ధరలు సామాన్యులకు అందుబాటులో లేనంతగా ఎదిగిపోతాయి. బంగారం ధర రెట్టింపవుతుంది. శని గ్రహసంచార విశేషముచే యుద్ధవాతావరణం అలుముకుంటుంది. అఘోరపాశుపత హోమం చేయండి శని అనుగ్రహం లభిస్తుంది. ప్రస్తుతం శనిభగవానుడు మకరరాశి ప్రవేశం వల్ల పన్నెండు రాశుల వారికి ఫలితాలు ఎలా ఉన్నాయో చూద్దాం.

**మేషరాశి :-** మేషరాశి వారికి శని మకరరాశి సంచారం వల్ల శుభసూచకాలు గోచరిస్తున్నాయి. వృత్తి ఉద్యోగాలపరంగా అభివృద్ధి బాగుంటుంది. ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. విదేశీయాన సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. పెద్దల ఆరోగ్యం గురించి జాగ్రత్త వహించాలి. ఇది అత్యంత ముఖ్యమైన విషయం. వ్యాపారం బాగుంటుంది. ఆర్థికస్థితి బాగుంటుంది. ఋణాలు చేసిన వారు చాలా వరకు ఋణాలను తీర్చివేయగలుగుతారు. వివాహాది శుభకార్యాల విషయాలలోనూ శని భగవానుని అనుగ్రహం వల్ల మంచి ఫలితాలను సాధిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అది అపార్ట్‌మెంట్ కావచ్చు, స్వంత ఇల్లు కావచ్చు. స్థలం కావచ్చు, పొలం కావచ్చు. ఏదైనా ఒక ఆస్తి కొనుగోలు చేస్తారు. ఆరోగ్యపరమైన విషయాలలో చాలా జాగ్రత్తలు వహిస్తారు. ఎలాంటి ఇబ్బందులు లేని వాతావరణం గోచరిస్తుంది. నూతన భాగస్వాముల విషయంలో స్వతంత్రించి నిర్ణయాలు తీసుకుంటారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగాన్ని సంపాదిస్తారు. క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపిక అవుతారు. మీరు జీవితాశయంగా భావించి కష్టపడుతున్న ఒక విషయంలో మీరు కోరుకున్న మంచి ఫలితాలే వస్తాయి. మధ్యవర్తిగా వ్యవహరించవద్దు. మధ్యవర్తి సంతకాలు చేయవద్దు. నూతన వాహన ప్రాప్తి. నూనెలు, ఇనుము వ్యాపారాలు అనుకూలిస్తాయి. పునర్వివాహ సంబంధ విషయ వ్యవహారాలు సానుకూలపడతాయి. సంతాన సంబంధమైన విషయాలలో ఒక ఆలోచన, దిగులు మనసులో ఉంటుంది. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు ఉత్సాహంగా చేయగలుగుతారు. మీ పోరాటం వల్ల మీతోపాటు ఇతరులకు కూడా మేలు చేకూరుతుంది. కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. సంవత్సర ప్రథమార్థంలో అమృత మహాపాశుపత హోమం, ద్వితీయార్థంలో అఘోరపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపుని ధరించండి. నిత్యం శనిగ్రహ స్తోత్రాన్ని పఠించండి.

**వృషభరాశి :-** వృషభరాశి వారికి ఆర్థికంగా అనుకూలంగా వుంది. మీకు రావలసిన డబ్బులు తిరిగివస్తాయి. కోర్టు వ్యవహారాలలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. రాజకీయపరమైన పదవులు లభిస్తాయి. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒకచోట కాకపోయినా మరొక చోట మంచి ఫలితాలనిస్తుంది. సంతాన సంబంధమైన విషయాలలో అసంతృప్తి ఉంటుంది. వాళ్ళలో మంచి మార్పులు రావాలని గట్టిగా ప్రయత్నం చేస్తారు. పిల్లలు, వాళ్ళ జీవితాలు బయటివాళ్ళతో ముడిపడి ఉన్నాయని తెలుసుకుంటారు. చెల్లించినటువంటి ట్యాక్స్‌కి సంబంధించిన బిల్లులు సరైన సమయానికి ఉపయోగపడతాయి. వైరివర్గంలోని ఒకవర్గం మీకు అనుకూలంగా పనిచేస్తారు. విదేశాలలో ఉన్నటువంటి మీ రక్తసంబంధీకులు ఆర్థికంగా ఆదుకుంటారు. ఏకపక్షంగా నిర్ణయాలు చేసి మీ వర్గాన్ని ఆదుకుంటారు. పరస్పరం ఉపయోగపడే విధంగా కొంతమంది వ్యక్తులతో సంబంధం ఏర్పడుతుంది. ఆరోగ్యపరమైన విషయాలలో కొద్దిపాటి జాగ్రత్తలు అవసరం. అనువంశిక ఆస్తులు కలిసొస్తాయి. మధ్యవర్తి పంచనామాల వల్ల, కోర్టుతీర్పులు వల్ల భూమి, ఉద్యోగ విషయాలు కలిసివస్తాయి. మోకాళ్ళ నొప్పి, వెన్నునొప్పి బాధించే అవకాశం ఉంది. తండ్రి ఆరోగ్యం గురించి జాగ్రత్త వహించాలి. సంతాన సంబంధమైన విషయాల్లో పురోగతి ఉంటుంది. వృత్తిఉద్యోగాల విషయంలో పురోగతి బాగుంటుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగం లభిస్తుంది. మీమీద ఉన్న నైతిక బాధ్యతల్ని నెరవేర్చడానికి కొన్ని త్యాగాలు చేస్తారు. గృహప్రాప్తి, వాహన ప్రాప్తి సంప్రాప్తిస్తాయి. రాజకీయ పరిస్థితి బాగుంది (90%). మీ ప్రతిష్ఠను మీ స్వంతవాళ్ళే దెబ్బతీస్తారు. మీరు అనుకున్నటువంటి స్థానాన్ని సాధించడానికి ఇది ఆటంకం అవుతుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. విదేశాలు వెళ్ళగలుగుతారు. విదేశాలలో చదువుకునే యోగ్యత, ఉద్యోగం చేసే యోగ్యత శనైశ్చరుని వల్ల లభిస్తుంది. పునర్వివాహ సంబంధమైన విషయ వ్యవహారాలు కలిసివస్తాయి. మంచి సంబంధం కుదురుతుంది. నూతన వ్యాపారవ్యవహారాలు చక్కగా నడుస్తాయి. ఇనుము, నూనె వ్యాపారాలు మధ్యస్తంగా ఉంటాయి. ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం, తగాదాలు లేని వాతావరణం ఏర్పర్చుకోవడం చెప్పదగిన సూచన. ప్రభుత్వసంబంధమైన అవార్డులు, రివార్డులు వస్తాయి. ఉత్తరాయణంలో అఘోర మహాపాశుపత హోమం, దక్షిణాయనంలో అమృత మహాపాశుపత హోమం చేయటం చెప్పదగిన సూచన. శక్తిలేని వారు కాలభైరవరూపుని ధరించాలి. శనైశ్చర గ్రహ ప్రార్థన చేయాలి.

**మిథునరాశి :-** మిథునరాశి వారికి అష్టమ శని సంచారం, శని స్వక్షేత్రంలో ఉన్న కారణం చేత అష్టమ శని దోషం వర్తించదు. ఆర్థికంగా ఉన్నటువంటి స్థితి మరింత మంచిగా వుంటుంది. వృత్తిఉద్యోగాలపట్ల అంకితభావం కనబరుస్తారు. దానికి తగిన ఫలితాలను అందుకుంటారు. స్టేట్ ఆఫీసర్‌గా ప్రమోషన్ వస్తుంది. జిల్లా అధికారులుగా ఎంపిక అవుతారు. కళా,సాహిత్య రంగాలలో మీకున్న అభిరుచికి ఒక వేదిక దొరుకుతుంది.

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

అందులో మానసికమైన ఆనందాన్ని, సంతృప్తిని కలిగి ఉంటారు. విదేశాలలో ఉండి ఇబ్బందులు పడుతున్న మీ వాళ్ళకు ఉద్యోగం రావడం, స్టాంపింగ్ పూర్తవడం జరుగుతుంది. మారినటువంటి పరిస్థితులను మీకు అనుకూలంగా మలుచుకో గలుగుతారు. వ్యవసాయరంగంలో ఉన్నవారికి పంట చేతికి వస్తుంది. గిట్టుబాటు ధర లభిస్తుంది. వ్యాపారస్తులకు రొటేషన్, లాభాలు బాగుంటాయి. డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం బాగా లాభిస్తుంది. సినీ, టీవీరంగాలలో ఉన్నవారికి మంచి అవకాశాలు వస్తాయి, ప్రఖ్యాతి లభిస్తుంది. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు ఫ్రీ మెడికల్ సీటుని తెచ్చుకోగలుగుతారు. ఈ రాశిలో జన్మించిన విద్యార్థులు ఐఐటి సాధిస్తారు. ఏదోరకమైనటువంటి ఉన్నతవిద్యనే మీరు అభ్యసిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. సమాజంలో మీ స్థాయిని పెంచుకుంటారు. వివాహాది శుభకార్యాలు కాస్త ఆలస్యంగా జరుగుతాయి. ఆశలు పెట్టుకున్న వ్యక్తులు ఆదుకుంటారు. ఆకస్మిక అదృష్టప్రాప్తి, ఉద్యోగప్రాప్తి, పదవీ ప్రాప్తి, ధనప్రాపి సంప్రాప్తిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. అయినవాళ్ళతో, దగ్గరివాళ్ళతో, బంధువర్గంతో కొద్దిపాటి వివాదాలు సంప్రాప్తిస్తాయి. ప్రజాసంబంధాలు బాగుంటాయి. వృత్తిఉద్యోగాలలో అభివృద్ధి, సన్మానాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమాజ సేవాకార్యక్రమాలు, మీ శక్తిమేరకు చేస్తారు. పదిమందిలో ఒక చెప్పుకోదగిన వ్యక్తిగా స్థాయిని, స్థానాన్ని సంపాదించగలుగుతారు. దానిని నిలబెట్టుకోవడానికి చాలా కష్టపడతారు. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశాలలో మీరు అనుకున్న కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికపరిస్థితి బాగుంటుంది. దురభ్యాసాలకు దూరంగా ఉండాలి. వచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకుంటారు. దీక్షా కార్యక్రమాలు చక్కగా చేయగలుగుతారు. రాజకీయంగా బాగుంది. వృత్తిఉద్యోగాలపరంగా మంచి అభివృద్ధి సంప్రాప్తిస్తుంది. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణ పుణ్యకాలంలో అమృత మహాపాశుపత హోమం, దక్షిణాయన పుణ్యకాలంలో అఘోరపాశు పత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవరూపుని ధరించాలి. శనైశ్చర గ్రహ ప్రార్థన చేయాలి.

**కర్కాటకరాశి :-** కర్కాటక రాశి వారికి ప్రజాసంబంధాలు బాగుంటాయి. అప్పు చేసినవాళ్ళు నూటికి 90% అప్పులను తీర్చగలుగుతారు. మొండికిపడిన వివాహం కుదురుతుంది. స్వగృహం నిర్మాణం అనేటువంటి కల నెరవేరుతుంది. మీరు కొనుగోలు చేసిన స్థిరాస్తులు విలువ ఇరవై రెట్లు పెరుగుతుంది. సాంకేతిక విద్యలో, వైద్య విద్యలో బాగా రాణిస్తారు. ఐ.టి. రంగంలో ఉన్నవాళ్ళకి డాక్టర్లకు సినీ, టివీ కళాకారులకు ముఖ్యంగా సాంకేతిక రంగంలో ఉన్నవాళ్ళకి మంచి అవకాశాలు కలిసివస్తాయి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోండి, అదే విధంగా సెల్ఫ్‌డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఏ విషయంలోనూ అశ్రద్ధ పనికిరాదు. సంతానసంబధమైన విషయాలలో వాళ్ళపై కోప్పడడం కన్నా మంచిగా కౌన్సిలింగ్ చేస్తే ఫలితాలు బాగుంటాయి. వృత్తిఉద్యోగాలపరంగా, వ్యాపారపరంగా అభివృద్ధి బాగుంటుంది. మోకాళ్ళ నొప్పులు వెన్నునొప్పి ఇబ్బందులు పెడతాయి. స్త్రీలకు జుట్టురాలిపోవడం మొదలగు సమస్యలు ఉంటాయి. సంఘ సేవాకార్యక్రమాలు బాగా చేస్తారు. ప్రతి మంచి కార్యక్రమంలోనూ మీ చేయి ఉంటుంది. మీడియాపరంగా కొంత దుష్ప్రచారం జరిగే అవకాశం ఉంది. జీవితభాగస్వామి ఆరోగ్యం విషయంలో ప్రత్యేకశ్రద్ధ అవసరం. దూరప్రాంత ప్రయాణాలు లాభిస్తాయి. విహారయాత్రలు అనేక దేవాలయాల సందర్శన మానసిక సంతోషానికి కారణం అవుతుంది. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. విద్యాసంబంధమైన విషయాలు, ఉద్యోగపరమైన విషయాలు మిశ్రమంగా ఉన్నాయి. సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు నూటికి ఎనభైపాళ్ళు మీకు అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉంది. సంతానసంబంధమైన విషయాలలో కొంత అసంతృప్తి ఉంటుంది. వ్యాపారసంబంధమైన విషయాలు బాగున్నాయి. ఆర్థికపరిస్థితి బాగుంది. ఏ పని వచ్చినా ఖర్చులకు డబ్బు లోటు ఉండదు. అదే విధంగా డబ్బులు పొదుపుచేద్దామని భావిస్తే ఒక్కరూపాయి కూడా పొదుపు చేయలేరు. మీరు ఖర్చులు తగ్గించుకునే విషయం మరిచిపోండి. మీరు ఆదాయం పెంచుకునే మార్గాలే ఎంచుకోండి, ఫలిస్తాయి. ఈతలకు వెళ్ళకండి. నదులలో, చెరువులలో దిగవద్దు, జాగ్రత్త. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అమృతమహాపాశుపత హోమం, దక్షిణాయనంలో అఘోరపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవరూపును ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**సింహరాశి :-** సింహరాశి వారికి అనువంశికమైన ఆస్తులు కలిసొస్తాయి. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా వుంటాయి. బంధువర్గం, మిత్రవర్గం సహకారం లభిస్తుంది. శుభకార్యాలు ముడిపడతాయి. మంచి పురోగతిని సాధిస్తారు. దాచిపెట్టినటువంటి సొమ్ముతో ఒక స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. బంధువుల మధ్య ఉన్నటువంటి బేధాభిప్రాయాల్ని సర్దుబాటు చేసుకుంటారు. ఐక్యమత్యమే అందరికీ ముఖ్యమని, అందరూ కలిసి ఉంటారు. ఇదంతా కూడా మీరు పూనుకోవడం వల్లనే జరుగుతుంది. విలువైనటువంటి ఆభరణాలను కొనుగోలు చేస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. వృత్తిఉద్యోగాలపరంగా ఉన్న చిక్కులు తొలగిపోతాయి. ఉద్యోగపరంగా మీ మీద వస్తున్నటువంటి ఆరోపణలకు సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి వస్తుంది, జాగ్రత్త వహించండి. శతృపీడ, నరఘోష నశిస్తుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. రాజకీయరంగంలో ఉన్నవారికి పదవీప్రాప్తి, అనుకూల పరిణామాలు. వైద్యవృత్తి, సాంకేతిక రంగంలో ఉన్నవారికి బోధనారంగంలో ఉన్నవారికి అనుకూలమైన ఫలితాలు. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. ఏ రంగంలోనైనా పోటీలో విజయం సాధిస్తారు. మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి, ఇ.ఎన్.టి. సమస్యలు, మధుమేహం బాధించే అవకాశం ఉంది. బలవర్ధక ఆహారం సమయానికి తిండి, నిద్ర అవసరం. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాలు చేస్తారు. కోర్టుతీర్పులు అనుకూలంగా ఉంటాయి. సంతానం విషయంలో కొంత ఇబ్బందులు ఉంటాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అఘోరపాశుపత హోమం, దక్షిణాయనంలో అమతృమహాపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**కన్యారాశి :-** కన్యారాశి వారికి వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పేటెంట్ రైట్ల విషయంలో మీ వాదన నెగ్గుతుంది. వ్యాపారాన్ని చక్కగా అభివృద్ధి చేయాలని, ఎక్కువ డబ్బులిచ్చి నిపుణులైన పనివాళ్ళని నియమించుకుంటారు. ఒక ముఖ్యమైన విషయంలో, అధికారంలో ఉన్న ఒక స్త్రీ వల్ల మేలుపొందుతారు. వస్త్ర వ్యాపారం, ఆభరణాల వ్యాపారం, లోహాల వ్యాపారం, ఇనుము వ్యాపారం, ఇసుక వ్యాపారం, ఇటుక వ్యాపారం, మైనింగ్ ఈ రకమైన వృత్తిఉద్యోగాలు కలిగిన వారు గొప్పగా సంపాదిస్తారు. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు తీసుకుంటారు. అందులో లాభాలు రావడానికి రాజకీయ పలుకుబడే కారణమవుతుంది.

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఈ రాశిలో జన్మించిన స్త్రీలు చక్కగా చదువుకొని గొప్పగా రాణించి, అత్యున్నతమైన ఉద్యోగాన్ని సాధించుకుంటారు. రైస్‌మిల్లు, నూనె మిల్లులు అభివృద్ధిలోకి వస్తాయి, లాభాలు తెస్తాయి. రాజకీయ పదవి కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. పాల వ్యాపారం బాగా లాభిస్తుంది. డైరీని మరింత విస్తరించాలని ఆలోచన చేస్తారు. వివాహాది శుభకార్యాలు నిశ్చయమవుతాయి. సమాజంలో మీకున్న పరపతిని మరింతగా వృద్ధి చేసుకోగలుగుతారు. జీవితాశయం నెరవేరుతుంది. మీ ఆలోచన, వ్యూహం నూటికినూరుపాళ్ళు ఫలిస్తాయి. పిల్లలకు సంబంధించిన విషయంలో కొన్ని ఇబ్బందులు, దిగులు ఉంటుంది. స్థిరాస్తులు కొనుగోలు చేయాలన్న మీ ఆలోచన కలిసివస్తుంది. ఋణాలు తీర్చివేయగలుగుతారు. కొత్త ఋణాలు తక్కువ వడ్డీకి తీసుకుంటారు. వ్యాపారం బాగుంటుంది. వృత్తిఉద్యోగాలపరంగా అభివృద్ధి బాగుంది. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. ప్రజాకర్షణ బాగుంటుంది. రాజకీయరంగంలోని వారికి మిశ్రమ ఫలితాలు. నూనె వ్యాపారం, ఇనుము వ్యాపారం, కన్‌స్ట్రక్షన్ వ్యాపారం, రియల్ ఎస్టేట్ కలిసివస్తాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. జీవితభాగస్వామి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అమృతమహాపాశుపత హోమం, దక్షిణాయనంలో అఘోరపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును మెడలో ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**తులారాశి :-** తులారాశి వారికి వృత్తిఉద్యోగాలపరంగా గట్టి పోటీ ఉంటుంది. మీరు తక్కువగా అంచనా వేసిన వ్యక్తులు మీకు ప్రధాన పోటీదారులు అవుతారు. మనం నేర్చుకున్న దానికన్నా నేర్చుకోవలసింది ఎంతో ఉందని తెలుసుకుంటారు. భార్యాభర్తల మధ్య మధ్యలో కొద్దిపాటి వివాదాలు రావచ్చు. పెద్దల జ్ఞాపకార్థం చాలా ఎక్కువ మొత్తాన్ని ఖర్చు పెడతారు. వాళ్ళ జ్ఞాపకార్థం అద్భుతమైనటువంటి మంచి కార్యక్రమాలు చేస్తారు. విదేశీయాన యోగం ఉంది. నిరుత్సాహపడకుండా ప్రయత్నాలు చేయండి. విదేశాలలో ఉన్న మీ రక్తసంంధీకులు మంచిగా సెటిల్ కావడం మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. వాళ్ళు పంపించిన డబ్బులతోనే వాళ్ళ పేరుమీద స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అవి మీరు కొన్నదానికన్నా ఇరవైరెట్లు అధిక ధర కలిగి ఉంటాయి. గ్రీన్‌కార్డు లభిస్తుంది. పర్మినెంట్ రెసిడెన్స్ కోసం ప్రయత్నాలు చేసేవారికి అనుకూలమైన ఫలితాలు ఉంటాయి. ప్రతిరోజూ ప్రతినిత్యం నాగసింధూరాన్ని ధరించండి, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవికి పూజ చేయండి.విద్యాయోగం బాగుంది. పోటీపరీక్షలలో విజయప్రాప్తి. వ్యాపారవ్యవహారాలు కలిసివస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. వృత్తిఉద్యోగాసపరంగా మార్పులు సంభవిస్తాయి. ఆ మార్పులు మంచికే దారితీస్తాయి. పిల్లలవిషయంలో జాగ్రత్తలు అవసరం. అర్ధాష్టమ శని నడుస్తున్న శని స్వక్షేత్రంలో ఉన్నాడు కనుక అర్ధాష్టమ శని దోషం చెప్పడానికి వీలులేదు. నామమాత్రపు దోషం మాత్రమే చెప్పాలి. అకౌంట్స్ వృత్తిలో ఉన్నవారికి కాలం అనుకూలం. డాక్టర్లకు వృత్తి,ఉద్యోగాలపరంగా అగ్నిపరీక్షా కాలం. విద్యార్థినీవిద్యార్థులకు చాలా బాగుంది. నల్లరేగడి భూములు బాగా కలిసివస్తాయి. వయోవృద్ధులు సహాయపడతారు. ఈ రాశిలో జన్మించినవారు పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించి, వాళ్ళ ఆశీస్సులు తీసుకుని మంచి ఫలితాలు సాధిస్తారు. మీరు చేసిన దానధర్మాల ఫలితం అక్కరకు వస్తుంది. ఆర్థికపరిస్థితి ఓ మాదిరిగా ఉంది. ఈ రాశిలో జన్మించినవారు ఉత్తరాయణంలో అఘోరపాశుపత హోమం, దక్షిణాయనంలో అమృతమహాపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**వృశ్చికరాశి :-** వృశ్చికరాశి వారు స్థిరాస్తులను కాపాడుకునే ప్రయత్నం ఎక్కువగా చేస్తారు. స్థిరాస్తులు కొత్తగా కొనుగోలు చేయాలనే ఆలోచనలేమీ ఉండవు. జీవితభాగస్వామి ఆరోగ్యం విషయంలో కొంత ఇబ్బందికరంగా వుంటుంది. ముహూర్తాలు లేకపోవడం, అందువల్ల కుదిరిన పెళ్ళిళ్ళు కూడా చేసుకోకపోవడం మానసిక వేదనకు దారితీస్తుంది. టెండర్లు లాభిస్తాయి, కళా,సాహిత్య,సాంస్కృతిక రంగాలలో ఉన్నవారికి, సినీ,టీవీరంగాలలో ఉన్నవారికి కాలం చాలా బాగుంది. ఈ రాశిలో జన్మించిన వారికి విదేశీయానం, గ్రీన్‌కార్డు లభిస్తాయి. పిల్లల విషయంలో ఒక ఆలోచన, దిగులు ఉంటుంది. రాజకీయపరమైన పదవి లభిస్తుంది. వివాహాది శుభకార్యాలు చేస్తారు. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. అవివాహితులైన స్త్రీలు పెళ్ళి విషయంలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ రాశిలో జన్మించిన వారు సిద్ధగంధంతో, మహాతీర్థం పొడితో, పరిమళగంధంతో మీకు ఇష్టమైన దేవతను, దేవుణ్ణి అభిషేకించండి. మంచి ఫలితాలు మీరు సాధించగలుగుతారు. మీ జీవితంలో ఈ సంవత్సరం ఒక టర్నింగ్ పాయింట్. జాగ్రత్తగా మసులుకుంటే సమయానుకూలంగా ప్రవర్తిస్తే మీ మనోభావాలు జాగ్రత్తపడితే అన్నివిధాలుగా మీరే ఉన్నతస్థితిలో ఉంటారు. ప్రతిరోజూ నాగసింధూరాన్ని ధరించండి. ఆర్థికంగా కొద్దిపాటి బలం చేకూరుతుంది. సాహసంతో నిర్ణయాలు తీసుకుంటారు. సాహసోపేతమైనటువంటి కార్యక్రమాలు లాభిస్తాయి. సహోదరసహోదరీవర్గం ఆరోగ్యం గురించి జాగ్రత్త వహించాలి. భుజం నొప్పి రావచ్చు. జుట్టు విషయమై ప్రత్యేక జాగ్రత్తలు అవసరం. వృత్తిఉద్యోగాలపరంంగా మీ స్థాయి పెరుగుతుంది. శుభకార్యాలు చేయగలుగుతారు. నిరుద్యోగులైన విద్యావంతులకు ఉద్యోగప్రాప్తి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు విద్యాపరంగా ఉన్నతస్థితిని సాధిస్తారు. పోటీపరీక్షలలో నెగ్గి మంచి ఉద్యోగాన్ని సంపాదిస్తారు. కుటుంబబాధ్యతల్ని మరిచిపోరు. ఈ రాశిలో జన్మించిన వారికి సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వ్యవసాయ సంబంధమైన దాని అనుబంధ సంబంధమైన వ్యాపారవ్యవహారాలు లాభిస్తాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అమృతమహాపాశుపత హోమం, దక్షిణాయనంలో అఘోరపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును మెడలో ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**ధనస్సు రాశి :-** ధనుస్సు రాశివారికి ఆర్థికంగా చాలా బాగుంది. రుణాలు తీర్చివేస్తారు. గత సంవత్సరం సంభవించినటువంటి ఇబ్బందుల వల్ల, వచ్చిన నష్టం వల్ల మీరెంతో బాధపడ్డారు. ఈ సంవత్సరం మీరు చేపట్టిన కార్యక్రమాలన్నీ అద్భుతంగా రాణిస్తాయి. మీరు ఊహించిన దానికంటే పదిరెట్లు ఎక్కువ సంపాదించగలుగుతారు. సమాజంలో మీ ఇమేజ్ పెరుగుతుంది. దూరప్రాంత ప్రయాణాలు చేయాలనుకున్న వారికి, విదేశాలు వెళ్ళాలనుకున్న వారికి కాలం అనుకూలంగా వుంది. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులకు మంచి యోగాలు కలిసివస్తాయి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు వైద్యవృత్తిలోనూ, ఐ.టి రంగంలోను మంచి ఫలితాలు సాధిస్తారు. వివాహ విషయంలో మీ అభిప్రాయాల్ని, మీ ఉద్దేశ్యాలను చాలా స్పష్టంగా చెబుతారు. దీనివల్ల ఇంట్లో కొంత అసౌకర్యమైన వాతావరణం ఏర్పడుతుంది. (కొద్దిమంది

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

విషయంలోనే అందరికీ కాదు). గతంలో కొనుగోలు చేసినటువంటి స్థిరాస్తిని లాభాలకు అమ్మేస్తారు. మరోచోట ఆస్తులను అభివృద్ధిచేస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. మానసికమైనటువంటి ధైర్యాన్ని కలిగి ఉంటారు. సుమంగళీ పసుపు, సిద్ధగంధంతో అమ్మవారికి పూజచేయండి. ఆర్థికసమస్యలు, ఈతి బాధలు, అనారోగ్యం ఇబ్బంది పెడతాయి. కీళ్ళనొప్పులు రాకుండా జాగ్రత్త వహించాలి. ఋణాలు చేసే పరిస్థితి గోచరిస్తుంది. పిల్లల చదువుల కోసం, శుభకార్యాల నిమిత్తం అప్పులు చేయవలసిన పరిస్థితి వస్తుంది. అత్యంత ధనికులైనటువంటి బంధువులు కానీ, స్నేహితులు కానీ ఆర్థికంగా ఆదుకోరు. కనీసం ఒకనాడు మీరిచ్చిన ధనాన్ని తిరిగి ఇద్దామన్న జ్ఞానం కూడా కలుగదు. శుభకార్యాలు భగవంతుడి దయ వల్ల ఘనంగా జరుగుతాయి. సంతానంలో ఒకరికి లేక కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఆధ్యాత్మిక దీక్షా కార్యక్రమాలు మనోధైర్యాన్నిస్తాయి. నూతన వాహనాన్ని కొనుగోలు చేస్తారు. క్రీడారంగంలో రాణిస్తారు. యోగా, మెడిటేషన్ వంటివి మానసిక ప్రశాంతతకు కారణమవుతాయి. కార్యాలయంలో దూకుడుగా ప్రవర్తిస్తారు. దాంతో అన్ని విషయాలు సర్దుకుంటాయి. మీతో వివాదాలు మంచివి కావని శత్రువర్గం భావిస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అఘోరపాశుపత హోమం, దక్షిణాయనంలో అమతృమహాపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**మకరరాశి :-** మకర రాశివారికి జన్మరాశిలోని శని గ్రహసంచారం స్వక్షేత్రం కనుక చెడు ఫలితాలు ఎక్కువగా ఉండవు. సన్నిహితుల వల్ల, బంధువుల వల్ల మేలు జరుగుతుంది. మానసికమైనటువంటి ధైర్యాన్ని కలిగి ఉంటారు. ప్రతి విషయంలోనూ, ప్రతి కోణంలోనూ అందరికీ టాపిక్ పాయింట్ మీరే అవుతారు. వ్యవసాయరంగంలో మంచి ఫలితాలు ఉంటాయి. పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుంది. ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కాలం బాగుంది. జీతాలు పెరుగుతాయి. అదే కోణంలో వివాహాది శుభకార్యాలు మధ్యవర్తుల ప్రమేయం వల్ల ముడిపడతాయి. ఒకవైపు నుండి వచ్చిన సమాచారాన్ని ఆధారంగా నిర్ణయాలు తీసుకోవద్దు. రెండువైపుల ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోండి. రాజకీయ పదవి ఆకస్మికంగా వరిస్తుంది. విదేశాలు వెళ్ళాలనే మీ ఆలోచన, విదేశాలలో చదువుకోవాలనే మీ ఆలోచన ఫలిస్తాయి. విదేశాలలో ఉండి ఉద్యోగం లేకుండా బాధపడుతున్న వారికి ఖచ్చితంగా ఉద్యోగం లభిస్తుంది. విదేశాలలో స్థిరపడాలన్న మీ ఆలోచన ఫలిస్తుంది. మారినటువంటి రాజకీయ పరిస్థితులు మీకు అనుకూలంగా వుంటాయి. ట్రంప్ కంపువల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడినా, నిరాశ ఏర్పడినా ప్రస్తుతం మంచిరోజులు వస్తాయి. కంపు పోయినటువంటి ప్రశాంతమైన, స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది. మీ నిద్రలేని రాత్రులకు ఫుల్‌స్టాప్ పడుతుంది. వివాహాది శుభకార్యాలు, నూతన వ్యాపారాలు, షేర్‌మార్కెట్, స్పెక్యులేషన్ లాభిస్తాయి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు పెళ్ళిచేసుకోవాలో, చేసుకోకూడదే లేక కొన్నాళ్ళు ఆగి పెళ్ళి చేసుకోవాలో ఈ విషయంలో ఒక నిర్ధారణకు రాలేరు. స్థిరాస్తులు కలిసివస్తాయి. కోర్టుతీర్పులు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగపరంగా మీకు జరిగిన అన్యాయాన్ని కోర్టు సరిదిద్దుతుంది. బంధువులు, స్నేహితులు, సహోద్యోగులు వెన్నుపోటు పొడుస్తారు. మీ పిల్లలు బాగా చదువుకుంటున్నారని చాలామంది అసూయపడతారు. నరఘోష, నరదృష్టి ఏది కారణమో కానీ బాగా చదువుకునే పిల్లలు, మంచి మార్కులు తెచ్చుకునే పిల్లలు మంచిమార్కులు తెచ్చుకోలేకపోతారు. విద్యాపరంగా వెనుకంజలో ఉంటారు. స్వగృహం అనే చిరకాల వాంఛ నెరవేరుతుంది. ఈ పాటికే స్వగృహం ఉన్నవారికి ఒక స్థలంకానీ, పొలంకానీ కొనే పరిస్థితి గోచరిస్తుంది. ఆర్థికబాధలు, ఋణబాధలు ఎక్కువగా ఉంటాయి. వ్యాపారాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి. మీ దగ్గర అప్పుగా డబ్బులు తీసుకున్నవాళ్ళు డబ్బులు ఎగ్గొడతారు. లేకపోతే ఐ.పి. దాఖలు చేస్తారు. కీలకమైన డాక్యుమెంట్స్ పోవడం లేక ఎవరైనా కాజేయడమో జరుగుతుంది, తస్మాత్ జాగ్రత్త. ఈ రాశిలో జన్మించిన వారు ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, ఒకటిన్నర కేజీ నల్లనువ్వులు దానంగా ఇచ్చి, కాలభైరవ రూపును మెడలో ధరించాలి. వివాహాది శుభకార్యాలు ఘనంగా చేయగలుగుతారు. విదేశీయానం లాభిస్తుంది. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అమృతమహాపాశుపత హోమం, దక్షిణాయనంలో అఘోరపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును మెడలో ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**కుంభరాశి :-** కుంభరాశి వారకి అన్నివిధాలుగా అనుకూలంగా వుంది. మీ సన్నిహిత మిత్రులు, బంధువులు మీ అనుచరులు ముఖ్యమైనటువంటి రాజకీయ పదవులలో ఉండటం, మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. మీకు కూడా రాజకీయ పదవి వరిస్తుంది. ఎన్నికలు జరిగే విధానం అక్కడ ఏర్పడినటువంటి నీచనకృష్టమైనటువంటి పరిస్థితి మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వివాహాది శుభకార్యాలు నిశ్చయమవుతాయి. స్వగృహనిర్మాణం అనేటువంటి మీ చిరకాల వాంచ నెరవేరుతుంది. ఇందులో గమనించవలసిన విషయంలో మరొకటి ఏమిటంటే మీరు ఒక ఇల్లు కొనుక్కుంటారు, గ్రహాలు అనుకూలంగా ఉండడం వలన ముఖ్యంగా శని అనుకూలంగా ఉండడం వలన రెండు ఇళ్ళు మీకు వస్తాయి. అన్నింటికీ మనోధైర్యం ముఖ్యమని భావిస్తారు. నైతిక విలువలు కలిగి ఉంటారు. డబ్బుల కోసం రంగులు మార్చరు. మీతో మాట్లాడడానికి అవినీతిపరులకు ప్రాణసంకటం. విదేశీయాన సంబంధమైన విషయాలు కలిసొస్తాయి. ఈ రాశిలో జన్మించిన నూటికి తొంబైశాతం మందికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. విదేశాలలో నిర్భయంగా ఉండే వాతావరణం నెలకొంటుంది. గతంలో ఉన్న భయాలు, టెన్షన్స్ ఉండవు. కుంభరాశి వారికి ఏలిననాటి శని ప్రారంభమైంది. చెడుఫలితాలు ఎక్కువగా ఉండవు. శని మంచి చేయడానికే ప్రయత్నిస్తాడు. కుంభరాశికి అధిపతి శని. అందువల్లనే ఏలిననాటి శని చెడు ఫలితాలు ఈ రాశివారికి చాలా తక్కువగా ఉంటాయి. వ్యాపారం బాగుంటుంది. వృత్తిఉద్యోగాపరంగా అభివృద్ధి, ఉద్యోగప్రాప్తి, ఉద్యోగంలో ప్రమోషన్, స్థిరాస్తుల కొనుగోలు, కోర్టుతీర్పులు అనుకూలం. వివాదస్పద అంశాల్లో కొన్ని ఇబ్బందులు, సంతాన సంబంధమైన విషయాల్లో అసంతృప్తి కలుగుతాయి. శుభకార్యాలు చేస్తారు. స్వగృహనిర్మాణం కానీ లేక స్థలం కానీ, పొలంకానీ కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఉన్నతాధికారులతో సఖ్యత, నూతన ఋణాలు తీసుకోవడం, వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుంది. రియల్‌ఎస్టేట్ వ్యాపారం, కన్‌స్ట్రక్షన్ వ్యాపారం, ఇసుక, నూనె, ఇనుము, గృహనిర్మాణ సామాగ్రి, వైద్యం, విద్య, మద్యం అన్నిరకాల వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. రాజకీయరంగంలో ఉన్నవారికి పదవీప్రాప్తి. ఎన్నికలలో విజయప్రాప్తి సంభవిస్తాయి. వెన్నునొప్పి,

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మోకాళ్ళనొప్పి, కీళ్ళనొప్పులు, ఇ.ఎన్.టి. ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెడతాయి. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగాన్ని పొందుతారు. ఈ రాశిలో జన్మించిన వారు ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, ఒకటిన్నర కేజీల నల్లనువ్వులు దానంగా ఇచ్చి, కాలభైరవరూపును మెడలో ధరించాలి. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అఘోరపాశుపత హోమం, దక్షిణాయనంలో అమృతమహాపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

**మీనరాశి :-** మీనరాశి వారికి ఏకాదశంలో శని సంచరిస్తున్నాడు. విశేష రాజయోగం. మీనరాశి వారికి ఆర్థికంగా అనుకూలంగా వుంది. శని భగవానుని అనుగ్రహం వల్ల మీ జీవితంలో ముఖ్యమైనటువంటి మంచి సంఘటనలు జరుగుతాయి. విదేశీ సంబంధమైన వివాహాన్ని చేసుకోవాలని కోరుకుంటారు. చివరి నిమిషంలో స్వదేశంలో స్థిరపడాలని నిశ్చయించుకుంటారు. ఈ రాశిలో జన్మించిన కొంత మందికి విదేశాలలో చదువుకునే అవకాశం, విదేశాలలో ఉద్యోగం చేసే అవకాశం రెండూ కలిసివస్తాయి. వివాహం, గృహప్రవేశం, గృహనిర్మాణ, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, సీమంతం, ఉపనయనం ఇలాంటి శుభకార్యాలన్నీ ఘనంగా చేస్తారు. మానసికమైన సంతృప్తిని కలిగి ఉంటారు. రాజకీయపదవి లభిస్తుంది. సమాజంలో మీ స్థాయి పెరుగుతుంది. వృత్తి ఉద్యోగవ్యాపారాలపరంగా ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు రాజయోగం కలుగుతుంది. ఈ రాస్యాధిపతియైనటువంటి గురువు కుంభరాశిలో సంచరించినప్పుడు మరిన్ని మంచి ఫలితాలు ఉంటాయి. "కుంభౌ–కర్కాటక ఫలం" దీనర్థం ఏమిటంటే కర్కాటకంలో గురువు ఉచ్ఛస్థితిలో ఉంటాడు, మంచి యోగాన్ని ఇస్తాడు. అదేవిధంగా కుంభరాశిలో ఉన్నప్పటికీ కర్కాటకంలో ఉన్న ఫలితాలనే ఇస్తాడు అని దీని అర్థం. ఆర్థికాభివృద్ధి, ఐశ్వర్యప్రాప్తి, వాహన ప్రాప్తి, ఉన్నత ఉద్యోగప్రాప్తి, రాజకీయ అధికారప్రాప్తి, పోటీపరీక్షలలో విజయప్రాప్తి, సివిల్స్‌కి ఎంపికవుట, వైద్యవిద్య, సాంకేతిక విద్య, ఐ.ఐ.టి వంటి వాటిల్లో రాణింపు, హెచ్–1బి వీసా, పి.ఆర్. గ్రీన్‌కార్డ్ లభిస్తాయి. ఆరోగ్యం మెల్లిమెల్లిగా కుదుటపడుతుంది. సంతాన సంబంధమైన విషయాల్లో అభివృద్ధి, విదేశీయానం, విదేశాలలో చదువు, ఉద్యోగం సంప్రాప్తిస్తాయి. నూనె వ్యాపారం చాలా బాగుంటుంది. వ్యాపారపరమైన విషయాల్లో కలుసుబాటు, జనాకర్షణ కలుగుతాయి. విద్యాసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. వివాహాది శుభకార్యాలు శ్రమలేకుండా కుదురుతాయి. ఘనంగా శుభకార్యాలు చేయగలుగుతారు. దీక్షా కార్యక్రమాలు ఫలిస్తాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, విద్యాసంస్థలు, మీ ఆధ్వర్యంలో నడిచే హాస్పటిల్స్ బాగుంటాయి. మీడియాపరంగా ప్రఖ్యాతి లభిస్తుంది. ఆర్థికపరిస్థితి ఇబ్బందిలేకుండా గడిచిపోతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ప్రభుత్వపరమైన పదవులు, టెండర్లు, లైసెన్సులు, లీజులు మొదలైనవి అనుకూలిస్తాయి. వ్యాపార విస్తరణ రాష్ట్రాలను, దేశాలను దాటిపోతుంది. సినిమా, టీవీ రంగంలో చక్కగా రాణిస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ఉత్తరాయణంలో అమృతమహాపాశుపత హోమం, దక్షిణాయనంలో అఘోరపాశుపత హోమం చేయాలి. శక్తిలేని వారు కాలభైరవ రూపును మెడలో ధరించాలి, శనిగ్రహ స్తోత్రం పఠించాలి.

## సంతానం కలగకపోవడానికి శాపాలే కారణమా ?

పెళ్లై చాలాకాలమైనా సంతానము కలుగకపోవడానికి తెలిసికాని, తెలియకకాని చేసిన పాపాలే ప్రధాన కారణమని జ్యోతిష్య శాస్త్రం ఘోషిస్తుంది. సర్పశాపము, పితృశాపము, మాతృశాపము. భ్రాతృశాపము, ప్రేతశాపము, బ్రాహ్మణ శాపము, మిత్ర శాపమువున్నాయి. కావున ఆయా శాంతులు చేయించి, దేవుని సేవించటం ద్వారా స్వామివారి చల్లని దీవెనలతో సంతానము కలుగవచ్చును. అలాగే సముద్రస్నానము, అది కూడా రామేశ్వరం దగ్గర స్నానం చేస్తే మరింత ఫలితం కలుగుతుంది. సముద్రస్నానం ఎక్కడైనా ఒక్కటే కదా అని ఆలోచించకండి. ఒక్కో ప్రదేశంలో ఒక్కో శక్తి ఉంటుంది.

## మానవుని ప్రవర్తన ఎలా ఉండాలి ?

కొండ చిలువ వలె లభించిన దానితో తృప్తిచెందాలి. సీతాకోకచిలుక వలే పరులను ఇబ్బందులు పెట్టకుండా మకరందాన్ని ఆస్వాదించాలి. తేనేటీగ తేనెని కూడబెట్టినట్లు ధర్మాన్ని కూడబెట్టాలి. లేడిలా ఆకర్షణకు లోనుకారాదు. అత్యాశతో చేపలవలే గాలానికి చిక్కరాదు. పసిపాపలా ఆకలి తీరగానే సంతృప్తి చెందాలి. శిల్పి విగ్రహం మీద ఏకాగ్రత పెట్టినట్లు ధర్మంపై, భగవంతునిపై మనస్సు నిలపాలి. సమాజసేవపరంగానూ, శ్రేయస్సు కోరి ప్రవర్తించాలి.

## ఎవరి పాపాలు ఎవరికంటుతాయి ?

ప్రజలు చేసిన పాపాలు రాజుకూ, రాజు చేసే పాపాలు పురోహితులకూ, భార్య చేసిన పాపాలు భర్తకూ, శిష్యుడు చేసిన పాపము గురువుకూ, సంక్రమిస్తాయి. మగపిల్లవాడు తప్పుచేస్తే తల్లీ, ఆడపిల్ల తప్పుచేస్తే తండ్రీ బాధ్యులు.

## మంత్రజపం అంటే ?

మన్ త్రాయతే ఇతిమంత్రః మననం చేసేవారిని రక్షించేది మంత్రం. గురువుచే ఉపదేశింపబడిన మంత్రాన్ని జపించుటవల్ల మంత్రసిద్ధి కలుగుతుంది. "జపం"లో "జ" అంటే జన్మంరాకుండా, "ప" అంటే పాపపుణ్యాలు పోగొట్టే 'ము' అంటే ముక్తిని ప్రసాదించేది అని అర్థం. మంత్రజపం మనలో ఉన్న పాపపుణ్యాలు హరింపజేసి భవసాగరంలో పడకుండా రక్షిస్తుంది. అయితే జపం మూడు రకాలు 1. వాచకజపం, 2. ఉపాంశక జపం, 3. మానసిక జపం. 1. వాచక జపం – వాక్కుద్వారా శబ్దాన్ని బహిర్గతమయ్యేట్లుగా, బయటకు వినిపించేటట్లుగా జపించేది. దీనికన్నా ఉపాంశక జపం శ్రేష్ఠం. 2. ఉపాంశక జపం – పెదవులు కదిలిస్తూ, శబ్దం ఎవరికీ వినబడకుండా జపించేది ఉపాంశక జపం. వీనికన్నా మానసిక జపం శ్రేష్ఠమైనది. 3. మానసిక జపం – ఏదేని ఆసనంపై కూర్చొని, దేహాన్ని నిటారుగా నిలిపి, బాహ్యచింతనవీడి, శబ్దం బయటకు రాకుండా, పెదాలు కదలకుండా దృష్టిని పరమాత్మలో ఐక్యంచేసి, మనస్సులో జపించటం చాలా శ్రేయస్కరం. ఇట్టి జపమే జీవుణ్ణి శీఘ్రంగా బంధం నుండి విడుదల చేసి ముక్తిని ప్రసాదిస్తుంది. సిద్ధపురుషులెందరో ఇట్టి మంత్ర జపంచేసి సిద్ధిని పొంది ఉన్నారు.

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## గడపగౌరమ్మ

గడపగౌరమ్మ వాడేటప్పుడు ఇందులో సుమంగళీ పసుపు కలిపి ఉపయోగించాలి. ఈ రెండింటి కలయికే అపూర్వమైనది. గౌరీదేవి అనుగ్రహం వల్ల సంతాన పురోగతి కలుగుతుంది. మహాలక్ష్మీదేవి ఇంట్లో కాలుపెడుతుంది. శాశ్వతంగా మీ తరం ఉన్నన్నీనాళ్ళు మహాలక్ష్మీదేవి ఆశీస్సులు, అండదండలు మీకు లభిస్తాయి.

## శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్‌ని ఉపయోగించండి. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

## సుమంగళి పసుపు

ఇది స్వచ్ఛమైన పసుపు. దీన్ని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు. నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. **ఆహార పదార్థాలలో ఉపయోగించరాదు.**

## లక్ష్మీ కటాక్షం

లక్ష్మీకటాక్షం ఒక విశిష్ఠమైన దేవతా వృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీ ఆవాసన చేసి పవిత్రమైన సమిదలతో స్వాతి నక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమ భస్మంలో కొన్ని విశిష్ఠమైన ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికల భస్మాన్ని కలుపుతారు. లక్ష్మీకటాక్షం ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనిని వాడటం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది.

## నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ ! స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరం ధరించుట వల్ల శరీరములోని అయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య కంఠభాగమున ధరించవలెను. ఎదుటి వ్యక్తి దృష్టి మన మీద పడినప్పుడు దృష్టిదోషము తగిలిందంటారు. శాస్త్రీయంగా మన పెద్దలు చెప్పిన నరదృష్టికి స్పష్టమైన సమాధానములు లభిస్తాయి. కంటికి శక్తి ఉంది. అలాంటి కళ్ళు కలిగిన మానవుడు కోపం వచ్చినప్పుడు కళ్ళు ఎరుపెక్కుతాయి. సంతోషం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. దుఃఖం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. మానవుని మానసిక భావాలకు కళ్ళు ప్రత్యేక రూపాలు, నిదర్శనాలు. కొందరి కళ్ళు లేక కొందరి దృష్టి ఒకవ్యక్తి మీద పడినపుడు వాళ్ళ భావాలు అసూయపరమైనవా, అభిమానపూర్వకమైనవా అనే విషయం అలా ఉంచండి, కంటి దృష్టికి గల శక్తి చూపబడిన వ్యక్తి ముఖముపై ప్రభావము చూపుతుంది. కంటికి ఈ శక్తి ఉంది. కనుక ఇలాంటి దృష్టి నుండి నాగసింధూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది, ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భజపత్రి రతపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవు నెయ్యితో హోమం చేసి నాగసింధూరంలో మిశ్రమం చేస్తారు.

## సుగంధ సిద్ధగంధాక్షితలు

సుగంధ సిద్ధగంధాక్షితలు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజల్లో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్ఠమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలకన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతా వృక్షాల బెరడుతో సుగంధద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారుచేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రభోదం.

## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహా తీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

## రుద్రజడ

జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది.

## లక్ష్మీ ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీ ప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

## కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయడం ఒక మంచి సాంప్రదాయం. ప్రస్తుతం అంతా గ్యాస్ సిలెండర్ యుగం, ధూపంతో పొగ వేయాలంటే బొగ్గులు కావాలి. వాటిని నిప్పులతో రాజేసి దాని మీద గుగ్గిలం వేయాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆచరణలో ఇది కష్టసాధ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు 'కప్పు సాంబ్రాణి'ని తయారు చేశారు. ఆవుపేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్తమైనది, పవిత్రమైనది. కప్పు సాంబ్రాణీతో గానీ, అష్టమూలికా గుగ్గిలంతోగానీ ధూపం వేయడం చాలా మంచిది.



# జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానము – శ్రీకాళహస్తి



**ఆస్థాన సిద్ధాంతి - శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు**

- శ్రీకాళహస్తి – పరమశివుడు స్వయంభువుగా వాయులింగమై వెలసిన ప్రసిద్ధ శైవ క్షేత్రం. బ్రహ్మదేవుడు కైలాస పర్వం నుండి ఒక భాగాన్ని తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి దక్షిణ కైలాసం అని పేరు వచ్చింది. స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం. మూగజీవాలైన శ్రీ(సాలీడు), కాళ(సర్పము), హస్తి(ఏనుగు)లకు ముక్తిని ప్రసాదించిన క్షేత్రం.
- శ్రీ పార్వతీదేవి పరమశివుని ప్రార్థించి జ్ఞానాన్ని పొంది "శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక"గా పేరు పొంది భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న ముక్తి ధామం. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల వారు ఈ క్షేత్రానికి విచ్చేసి అమ్మవారి సన్నిధిలో అర్ధమేరు శ్రీచక్రాన్ని, ఆలయం లోపల స్పటిక లింగాన్ని స్వయంగా ప్రతిష్ఠ చేశారు.
- తిన్నడు అను కిరాతకుడు భక్తితో పరమ శివునికి తన కన్నును సమర్పించి, భక్త కన్నప్పగా కీర్తింపబడ్డాడు. భక్తునికి మొదటి ప్రాధాన్యత అన్న నానుడి ప్రకారం శ్రీకాళహస్తి క్షేత్రము నందు భక్త కన్నప్ప స్వామి ప్రథమ పూజను అందుకుంటున్నాడు.
- రాహు–కేతు సర్పదోష నివారణ పూజలకు ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందినది. ఉదయం .00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు రాహు–కేతు పూజలు జరుగును. పూర్తి వివరములు దేవస్థాన నందు పొందగలరు. ప్రతిరోజు నాలుగు సమయములందు రుద్రాభిషేకం జరుగును. సోమవారము (ఉదయం 5.00 గం॥, 6.00 గం॥, 10.00 గం॥లకు, సాయంత్రం 4.00 గం॥లకు), మంగళ, బుధ, గురు, శుక్ర, శని, ఆది వారములలో (ఉదయం 6.00 గం॥, 6.30 గం॥, 10.00 గం॥లకు, సాయంత్రం 4.00 గం॥లకు).
- శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము నందు భక్తులకు ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగును. రూ.1116/–లు, ఆ పైన వచ్చు విరాళములు శాశ్వత నిధికి డిపాజిట్ చేయబడును. విరాళములకు ఆదాయపు పన్ను మినహాయింపు కలదు. ANDHRA BANK, A/c. 051410100075977, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514
- సుదూర ప్రాంతముల నుండి వచ్చే భక్తులకు అన్ని వసతులతో కూడిన కాటేజీల నిర్మాణము దేవస్థానము చేపట్టినది. కాటేజి నిర్మాణ పథకమునకు భక్తుల నుండి విరాళములు స్వీకరించబడును. ANDHRA BANK, A/c. 051410011000001, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514
- ప్రతి సంవత్సరం అత్యంత వైభవముగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో "శ్రీకాళహస్తీశ్వర స్వామి – శ్రీ జ్ఞానప్రసూనాంబిక" అమ్మవార్ల రథోత్సవ వేడుక అంగరంగ వైభముగా నిర్వహించబడును. అశేష భక్త జనులతో రథోత్సవము మరియు నారద పుష్కరిణి నందు తెప్పోత్సవము జరుగును.
- శ్రీకాళహస్తి క్షేత్రములో గల కైలాసగిరికి ప్రతి సంవత్సరము కనుమ పండుగ రోజున మరియు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములో భాగంగా శ్రీ స్వామి, అమ్మవార్ల గిరి ప్రదక్షిణ కార్యక్రమము అత్యంత వైభవముగా జరుగును. ఈ గిరిప్రదక్షిణలో (23 కి.మీ) భక్తులు విశేషముగా తరలివచ్చెదరు.
- దేవస్థాన గోశాల నందు వేయి (1000) గోవుల సంరక్షణ జరుగుచున్నది. దేవాలయ ప్రాంగణములో గల సప్త గోకులము నందు భక్తులు గోపూజ నిర్వహించుకొనవచ్చును. గోశాల సమీపమున భరద్వాజ తీర్థం కలదు. గోసంరక్షణ ట్రస్టునకు విరాళములు ANDHRA BANK, A/c. 051410100159729, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514 నకు పంపగలరు.
- శ్రీకాళహస్తి క్షేత్రమునకు 8 కి.మీ. దూరములో ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతములో, పర్వత శ్రేణులలో శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారు కొలువై ఉన్నారు. ఇచ్చుట మార్కండేయ తీర్థం, శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం కలవు.
- శ్రీ కాళహస్తి దేవస్థానమునకు 18 ఉపాలయములు మరియు దత్తత ఆలయములు కలవు. దేవస్థాన నిర్వహణలో 250 వసతి గదులు (ఏ.సి&నాన్ ఏ.సి గదులు), మూడు డార్మిటరీలు, రెండు కళ్యాణ మండపములు కలవు. ఈ దేవాలయాలు. శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ నుండి 3. కి.మీ. దూరములో కలదు. రైల్వేస్టేషన్ నుండి దేవస్థానమునకు ఉచిత బస్సు సౌకర్యము కలదు. తిరుపతి విమానాశ్రయం నుండి శ్రీకాళహస్తి క్షేత్రము 28 కి.మీ. దూరములో కలదు.

**Temple Website : https:///tms.ap.gov.in**

ప్రతిరోజు ఉ॥ గం॥ 7.30 ని॥లకు శుభప్రదం, ప్రతి ఆదివారం ఉ॥ 8-00 గం॥లకు రాశిఫలాలు కార్యక్రమం స్టార్ 'మా' టీవీలో తప్పక చూడండి. www.mulugu.com చూడండి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro